## క్లుప్తంగా...

### నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు


బోడుప్పల్: విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా 33/11 ఇందిరానగర్ సబ్‌స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ ఓ ప్రకటనలో వెల్లడించారు. సాయినగర్ కాలనీ, ఆర్ఎన్ఎస్ కాలనీ, కమలానగర్ పార్ట్, ఆర్ఎన్ఎస్ ఫేస్3, రాయల్ మెడోస్, బాలచిత్తారినగర్, రాజలింగం కాలనీ ఫేస్1, 2, మహాలక్ష్మినగర్, అమ్మసాని వెంకట్‌రెడ్డి కాలనీ, పద్మావతి కాలనీ, అంజయ్య ఎన్‌క్లేవ్, సూరజ్‌నగర్, టెలిఫోన్ కాలనీ, బాలాజీ నగర్, లక్ష్మారెడ్డి కాలనీల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

### ఆర్థిక సహాయం అందజేత


ఆర్థిక సహాయం అందజేస్తున్న లక్ష్మీనారాయణ

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ నెహ్రూనగర్‌కు చెందిన సాలమ్మ కుమారుడి వివాహ అవసరాల నిమిత్తం బీఆర్ఎస్ నాయకులు బోదాసు లక్ష్మీనారాయణ సోమవారం రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు రాణి, సరోజ, లీలమ్మ, కమలమ్మచ మనీ, మల్లేష్, ఆకాష్, సూరి,తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా చందనోత్సవం


చందనాలంకారంలో మూలవిరాట్

మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్‌లోని లక్ష్మీ వేంకటేశ్వర దేవస్థానంలో సోమవారం చందనోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం మూల విరాట్‌కు ప్రధాన అర్చకుడు ముడుంబై వెంకటరమణాచార్యులు, అర్చకులు తులసి రమణాచార్యులు విశేష ఫలరస సహిత పంచామృతాభిషేకము, శత ఘటాభిషేము అనంతరం చందనోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ ఉమేష్‌సింగ్, ఈవో రవీందర్‌రెడ్డి, క్లర్క్ సుధాకర్ , భక్తులు పాల్గొన్నారు.

### ఘనంగా ఈడెన్ ప్రేయర్ చర్చి వార్షికోత్సవం


మాట్లాడుతున్న బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్: మల్లాపూర్ ఈడెన్ ప్రేయర్ మినిస్టర్స్ చర్చి 26వ వార్సికోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో బీఎల్ఆర్ టీమ్ ప్రతినిధులు కటార్ల భాస్కర్, పాస్టర్ అమ్మ సుశీల, పాస్టర్లు రవికుమార్, పాల్, జోషి, రవి, ప్రదీప్, హేమంత్ సురేశ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

### మజ్జిగ పంపిణీ


మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

అల్వాల్: అల్వాల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాజీవ్ రహదారి తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు సౌందర్యేశ్వరావు మాట్లాడుతూ వేసవిలో బాటసారులకు దాహం తీర్చడానికి అసోసియేషన్ తరుపున మజ్జిగ పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు రాజాసింహారెడ్డి, పాపారావు, సూర్యప్రకాష్, పద్మాచారి, తోట గోపాల్, సుదర్శన్‌రెడ్డి, బీంరాజ్, రాంచంద్రయ్య, సురేందర్‌రెడి, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### మత్తుపదార్థాల నియంత్రణకు కృషి చేయాలి

సాక్షి,మేడ్చల్‌జిల్లా: దేశభవిష్యత్ యువతరంపైనే ఆధారపడి ఉందని వారు సక్రమ మార్గంలో పయనించి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిషా ముక్త్ భారత్ అభియాన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజాన్ని ఆల్కహాల్, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు పట్టి పీడిస్తున్నాయని వాటికి యువత దూరంగా ఉండాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల నియంత్రణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.


ఈస్ట్ ఆనంద్‌బాగ్‌లో..


కార్మికులతో కలిసి కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి

# వాడవాడలా ఎర్రజెండా రెపరెపలు

మల్కాజిగిరి: అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా మల్కాజిగిరి,ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ల పరిధిలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. మల్కాజిగిరి చౌరస్తాలో సీపీఐ కార్యదర్శి యాదయ్యగౌడ్, ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, మల్కాజిగిరిలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ జెండాను ఆవిష్కరించారు.

**మున్సిపల్ కార్మికులకు సన్మానం**

మేడిపల్లి: మేడే సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో పని చేస్తున్న కార్మికులను కమిషనర్ రామకృష్ణారావు కార్మికులను శాలువాలతో సన్మానించి, అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, కార్మికులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. 25వ డివిజన్ కార్యాలయంలో కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి కార్మికులను శాలువాలతో సన్మానించి, మేడే శుభాకాంక్షలను తెలిపారు.

**శ్రామిక వర్గంపై ప్రభుత్వాల దాడి**

మల్లాపూర్: శ్రామిక వర్గంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాడి చేస్తున్నాయని సిఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పి.గణేష్ అన్నారు. మేడే సందర్భంగా నాచారం, మల్లాపూర్ పారిశ్రామికవాడలో సీఐటీయూ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వై.శేఖర్‌రెడ్డి, కృష్ణ, అబ్దుల్లా, వెంకట్ నారయణరెడ్డి, శ్రీనివాస్, అందాలు లక్ష్మీ, కృష్ణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో..

**ఈఎస్ఐ ఆస్పత్రిలో...**

నాచారం ఈఎస్ఐ ఆస్పత్రిలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్, కాంట్రాక్ట్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. నారాయణ రెడ్డి, విక్టోరియా, వేణుకుమార్, ధన్‌రామ్, చంద్రకళ, భాగ్య అరుణ, జామీనా ,సంతోష, రమేష్, బాలేశ్వరి, సౌందర్య, తదితరులు పాల్గొన్నారు.

**భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో...**

నాచారం భవన కార్మిక సంఘం ఆధ్వర్యంలో మే డే వేడుకలను నిర్వహించారు. తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ నల్లా రాధకృష్ణ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు నందికొండ శ్రీనివాస్‌రెడ్డి, కనుకుంట్ల విజయ్‌కుమార్; బీజేపీ నేత రాగిరి మోహన్‌రెడ్డి, సదానందం, బాలరాజ్, మధు తదితరులు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో...**

మల్లాపూర్ అశోక్‌నగర్‌లో ఏఐటీయూసీ, సీపీఐ సంయుక్తంగా నిర్వహించిన మే డే వేడుకల్లో కాంగ్రెస్ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

**బోడుప్పల్‌లో..**

బోడుప్పల్: రాజీవ్‌నగర్ కాలనీ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సల్ల నర్సింహ్మా , గౌరవ అధ్యక్షులు దానగల్ల యాదగిరి, ప్రధాన కార్యదర్శి మల్లేష్ పటేల్, కార్యవర్గ సభ్యులు వేణు, సతీష్, రాజు, మాల్యాద్రి, భాస్కర్, అశోక్ పాల్గొన్నారు.


బోడుప్పల్‌లో..


చర్లపల్లి పారిశ్రామికవాడలో ..

# పేద కుటుంబాల్లో వెలుగులు


చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి

హబ్సిగూడ: కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో ప్రభుత్వం పేద కుటుంబాల్లో వెలుగులు నింపుతుందని ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అన్నారు. హబ్సిగూడలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం తహసీల్దార్ గౌతమ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పేరుతో అందిస్తున్న ఆర్థిక సహాయం ఆడబిడ్డలు గల పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేదలు ఆర్థికంగా బలోపేతం అవుతున్నారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రఫీఉద్దీన్, కార్పొరేటర్లు ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డి, శాంతి సాయిజెన్‌శేఖర్, బండారు శ్రీవాణి, బీఆర్ఎస్ నాయకులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుర్మన్నకు శ్రమశక్తి అవార్డు


మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా శ్రమ శక్తి అవార్డు అందుకుంటున్న కుర్మన్న

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్‌కు చెందిన బీఆర్‌టీయూ కార్మిక విభాగం కాప్రా సర్కిల్ అధ్యక్షులు జి. కుర్మన్నకు శ్రమ శక్తి అవార్డు లభించింది. మే డే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా కుర్మన్న అవార్డును అందుకున్నారు. జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తూ కార్మికుల సమస్యలు, సంక్షేమం కోసం కృషి చేస్తున్నందుకు అవార్డును అందజేశారు.

## బోగ ప్రకాష్‌కు శ్రమ శక్తి అవార్డు

ఉప్పల్: ఉప్పల్ పీహెచ్‌సీలో పని చేస్తున్న బోగ ప్రకాష్ సోమవారం రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా శ్రమ శక్తి అవార్డు అందుకున్నారు. తెలంగాణ స్టేట్ పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ 3194 రాష్ట్ర కోశాధికారిగా పని చేస్తున్న ప్రకాష్ కోవిడ్ సమయంలో అందించిన సేవలకు గాను ఆయనకు అవార్డును ప్రదానం చేశారు. కార్యక్రమంలో నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, వెంకటేశ్వర రెడ్డి, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.


అవార్డు అందుకుంటున్న బోగ ప్రకాష్

# అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు


కూచిపూడి నృత్య ప్రదర్శన

ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో నర్తన కూచిపూడి డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పల్ల శ్రీవల్లి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. పూర్వరంగా విధి, పుష్పాంజలి, గణేష్, పంచరత్న, బ్రహ్మాంజలి, బాలగోపాల తారంగం, తిల్లాన తదితర అంశాలను ప్రదర్శించారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ పద్మజ రెడ్డి కళాకారులను సత్కరించారు.

# కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి


మాట్లాడుతున్న హోం మంత్రి మహమూద్ అలీ

ఉప్పల్: ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. సోమవారం రాత్రి ఉప్పల్ మేకల భారతి గార్డెన్‌లో మాజీ మేయర్ బొంతు రాంమోహ్మన్ ఆధ్వర్యంలో ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హోంమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారన్నారు. గతంలో 12 గురుకుల పాఠశాలలు ఉండేవని ప్రస్తుతం 204 రెసిడెన్సియల్ మైనార్టీ గురుకులాలు ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. దేశంలో సెక్యులరిజం అమలు కావాలంటే కేసీఆర్ ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మాజీ డిప్యూటీ మేమర్ బాబా ఫసియుద్దీన్, మర్రి రాజశేఖర్‌రెడ్డి, బన్నాల ప్రవీణ్, మేకల హనుమంత్‌రెడ్డి, మధు సూదన్ రెడ్డి, దర్గ దయాకర్‌రెడ్డి, గొల్లూరి అంజయ్య, బద్రుద్దీన్, మసీద్ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

హబ్సిగూడ: ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన ప్రభుదాస్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.60 వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కిరణ్‌కుమార్‌రెడ్డి, గరిక సుధాకర్, పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించాలి

జవహర్‌నగర్: జవహర్‌నగర్ డంపింగ్‌యార్డు నుంచి వెలువడుతున్న లీచెట్ (రసాయన వ్యర్థాలు)ను సమీపంలోని కార్మికనగర్ కాలనీలోకి వదులుతున్న డంపింగ్‌యార్డు నిర్వాహకులు, రాంకీ సంస్థపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జవహర్‌నగర్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్, బోడుప్పల్ కార్పొరేటర్ అజయ్‌కుమార్ అన్నారు. సోమవారం డంపింగ్ యార్డు వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాంకీకి వ్యతిరేకంగా ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షపు నీటి ముసుగులో మురుగు వ్యర్థాలను నిల్వచేసిన నీటిని కాలనీలోకి పంపిస్తున్నారని ఆరోపించారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. డంపింగ్ యార్డు కారణంగా పలు కాలనీల వాసులు ఇప్పటికే శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాంకీ సంస్థకు కొమ్ము కాస్తుందన్నారు. సమస్యపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని ఆరోపించారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని అక్కడినుంచి తరలించారు. కాంగ్రెస్ నాయకులు వినయ్‌కుమార్, గండి సునీత, చింత విజయ, జయమ్మ, సుమన్, స్థానికులు శ్రీనివాస్, బాలరాజు, ఉపేందర్ పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నేతలు

# లోతట్టు ప్రాంతాల్లో కార్పొరేటర్ పర్యటన

రామంతాపూర్: డివిజన్ పరిధిలోని శాంతినగర్, భరత్‌నగర్ ప్రాంతాల్లో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ఇళ్లల్లోకి నీరు చేరింది. దీనిపై సమాచారం అందడంతో జోనల్ కమిషనర్ పంకజ అదేశాల మేరకు ఇంజినీరింగ్ అధికారులు, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ తదితరులు సోమవారం డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. శాంతినగర్, భరత్‌నగర్‌లో బాక్స్ డ్రైన్ లేకపోవడమే ఇందుకు కారణమని అధికారుల దృష్టికి తెచ్చారు. బాక్స్ డ్రైన్ పనులు చేపట్టి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.


బస్తీల్లో పర్యటిస్తున్న కార్పొరేటర్, అధికారులు

## డీసిల్టింగ్‌లో అలసత్వం వద్దు


డీసిల్టింగ్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్

మల్కాజిగిరి: నాలాల డీసిల్టింగ్ పనుల్లో అలసత్వం వహించరాదని ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం డివిజన్ పరిధిలోని సత్య రాఘవేంద్ర కాలనీ, సత్తిరెడ్డి కాలనీలో ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పర్యటించారు. నాలాల్లో ఎప్పటికప్పుడు డీసిల్టింగ్ చేయాలని ఎక్కడైనా పైపులైన్లు దెబ్బతింటే వెంటనే మార్చాలని సూచించామన్నారు. కార్యక్రమంలో ఏఈ శ్రీకాంత్, మేనేజర్ వేణుగోపాల్‌నాయుడు, వీఐ రజనీకాంత్, బాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

మల్కాజిగిరి: నాలాల్లో పడి చిన్నారులు మృతి చెందుతున్న సంఘటనల్లో బాధ్యులైన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ గ్రేటర్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ జోన్ పరిధిలో పలు సంఘటనలు చోటు చేసుకుంటున్నా కిందిస్థాయి సిబ్బంది పై చర్యలు తీసుకుంటున్నారే తప్ప సికింద్రాబాద్ జోనల్ కమిషనర్, ఇంజినీరింగ్ అధికారులపై చర్యలు తీసుకోవం లేదన్నారు.


జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

## కేసీఆర్ క్షమాపణలు చెప్పాలి

మల్కాజిగిరి: దివ్యాంగులను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ క్షమాపణలు చెప్పాలని దివ్యాంగుల హక్కుల పోరాటసమితి జిల్లా అధ్యక్షుడు వినయ్ డిమాండ్ చేశారు. సచివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జాతీయ కమిటీ పిలుపు మేరకు సోమవారం ఆనంద్‌బాగ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. దివ్యాంగుల పట్ల ముఖ్యమంత్రి ప్రవర్తించిన తీరు బాధాకరమని, తన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రమేష్‌కుమార్, రామ్‌కుమార్, మల్లేష్, రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలియజేస్తున్న నాయకులు

# తెలంగాణ ఉద్యమకారుడికి చేయూత

అల్వాల్: కిడ్నీ సంబంధిత సమస్యతో బాధపడుతున్న వినాయక్‌నగర్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు జనిగే గోపి యాదవ్‌కు మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ చేయూత అందించింది. గత కొంతకాలంగా ఆనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్‌లో చికిత్స పొందుతున్న గోపి యాదవ్‌ను మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పరామర్శించారు. ఆసుపత్రికి వెళ్లి వైద్య ఖర్చులను తాను భరిస్తానని భరోసా ఇచ్చారు. సోమవారం మల్కాజిగిరి నియోజవర్గం మీడియా కన్వీనర్ గుండా నిరంజన్ ఎంఎస్ఎస్ఓ ద్వారా బాధిత కుటుంబానికి రెండు నెలలకు సరిపడే నిత్యవసర వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు కృష్ణమూర్తిగౌడ్, తులసి సురేష్, శేఖర్‌గౌడ్, బాలకృష్ణగుప్త, గోపాల్, ఆగమయ్య, ఉమేష్‌కుమార్ తదితరులు ఉన్నారు.


నిత్యావసర సరుకులు అందజేస్తున్న గుండా నిరంజన్

# చినుకు పడితే కునుకు కరువు

మేడిపల్లి: ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో పలు కాలనీలు జలమయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మల్లికార్జున నగర్,బుద్దానగర్, 10వ డివిజన్ లోని పలు కాలనీలను వరద నీరు ముంచెత్తింది. అకాల వర్షాలకు కాలనీలు జలమయమైతే రాబోయే వర్షాకాలం ఎలాంటి సమస్యలు ఎదుర్కోవాలోనని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



జలమయమైన మల్లికార్జున నగర్, బుద్దానగర్ కాలనీలు


10 వ డివిజన్‌లో కాలనీ వాసుల కష్టాలు